కేసీఆర్‌కు వృక్షార్చన..!

అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 16: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ సాధకుడు, ఈ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు(కేసీఆర్) జన్మదినం సందర్భంగా సోమవారం వృక్షార్చనను వేడుకగా జరపాలని పార్టీ శ్రేణులకు మండల అధ్యక్షుడు బోయిన పల్లి సుధాకర్‌రావు పిలుపునిచ్చారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణను అన్ని రంగాల్లో అగ్ర భాగాన నిలిపిన కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని, విరివిగా మొక్కలు నాటాలని అన్నారు.

అశ్వారావుపేటలో..

అశ్వారావుపేట, ఫిబ్రవరి 16: కేసీఆర్ జన్మదినమైన సోమవారం వృక్షార్చనను బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు జయప్రదం చేయాలని మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి పిలుపునిచ్చారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.. స్థానిక బస్టాండ్ ప్రాంగణంలో ఉదయం 9.30 గంటలకు మొక్కలు నాటనున్నట్లు చెప్పారు. కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పాలు, పండ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తామని అన్నారు.

దమ్మపేటలో..

దమ్మపేట, ఫిబ్రవరి 16: కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం నియోజకవర్గవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి దొడ్డా రమేష్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కేసీఆర్ జన్మదినం సందర్భంగా దమ్మపేటలో సోమవారం ఉదయం 10.00 గంటలకు మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుచే కేక్ కట్ చేస్తారని, ఆ తర్వాత స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తారని, ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటుతారని చెప్పారు. దీనిని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు.

మణుగూరు టౌన్/బూర్గంపహాడ్..

మణుగూరు టౌన్/బూర్గంపహాడ్, ఫిబ్రవరి 16: బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం వేడుకలను సోమవారం మండల వ్యాప్తంగా నిర్వహించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పీఏ మహేశ్వరం సాయినాథ్, మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి ఆదివారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం 9:00 గంటలకు సారపాకలోని రాజీవ్‌నగర్ సాయిరాం స్కూల్ వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు హాజరవుతారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

సీవోఈ ప్రవేశ పరీక్షకు 377 మంది

దమ్మపేట రూరల్, ఫిబ్రవరి 16: గిరిజన గురుకుల కాలేజ్ ఆఫ్ ఎక్స్‌లెన్స్(సీఓఈ)లో ఇంటర్‌లో ప్రవేశానికి ఆదివారం దమ్మపేట కేంద్రంలో పరీక్ష జరిగింది. మొత్తం 395 మందికిగాను 377 మంది హాజరయ్యారు.

భద్రాద్రి రామయ్యకు నిత్య కల్యాణం

నిత్య కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు

భద్రాచలం, ఫిబ్రవరి 16: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణపుష్పాలతో అర్చకులు అర్చన జరిపారు. అంతరాలయంలోని ధృవమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దంపతులకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

రామాలయ నిర్మాణానికి భక్తుల వితరణ

నగదు అందజేస్తున్న కమటం దంపతులు

అశ్వాపురం, ఫిబ్రవరి 16: మండలంలోని మొండికుంట గ్రామంలో మార్చి 9న ప్రతిష్ఠకు సిద్ధమవుతున్న శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన కమటం వెంకటేశ్వరరావు, సుగుణ దంపతులు ఆదివారం రూ.1,51,116లు ఆలయనిర్మాణ కమిటీకి అందజేశారు. కార్యక్రమంలో భక్తులు, కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

మహా శివరాత్రి మహోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ

టేకులపల్లి, ఫిబ్రవరి 16: మండలంలోని మద్రాస్‌తండా గ్రామ పంచాయితీ పరిధి కొండంగలబోడు గ్రామ కొత్తకొండా వీరభద్రస్వామి ఆలయంలో మహాశివ రాత్రి మహోత్సవం సందర్భంగా స్వామి వారి కల్యాణ ప్రచార పోస్టర్లను మాజీ సర్పంచ్ కోరం సురేందర్ ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు జర్పుల లచ్చు, దస్రు, వీరన్న, శంకర్, బాలాజీ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మోరంపల్లిబంజర్‌లో వైద్యశిబిరం

వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 16: మండలంలోని మోరంపల్లిబంజర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భద్రాచలం నేతాజీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని హెచ్ఎం సుజాత ప్రారంభించారు. 200 మంది రోగులకు వైద్యులు హేమంత్ కాకర్ల వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. శిబిరంలో ఆసుపత్రి నిర్వాహకులు జక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వైద్యులు నర్సింహారెడ్డి, గ్రామపెద్దలు దామోదరరెడ్డి, బిజ్జం వెంకట్రామిరెడ్డి, సోము ఆదిరెడ్డి, ఉమ్మినేని శ్రీనివాసరావు, మూల లక్ష్మిరెడ్డి, చేయూత ట్రస్టు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గౌడ సంఘం బలోపేతానికి కృషి

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 16: గౌడ సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఇల్లెందు మండల గౌడ సంఘం నాయకుడు నరాటి వెంకన్న అన్నారు. ఆదివారం మండలంలోని చల్లసముద్రం పంచాయతీలో జరిగిన గౌడ కుల సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతాల గౌడ కులస్తులకు కల్పించిన ఆర్టికల్ 342-5వ షెడ్యూల్ అమలు కోసం పోరాడేందుకు గౌడ కులస్తులందరూ సమిష్టిగా కలిసి రావాలన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పర్యటన

అశ్వారావుపేట (ములకలపల్లి), ఫిబ్రవరి 16: ములకలపల్లి మండలంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదివారం పర్యటించారు. పూసుకుంట-కట్కూరు గ్రామాల మధ్య హైలెవెల్ బ్రిడ్జి, మూకమామిడి గ్రామంలో కేజీబీవీ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 16: మండలంలోని బాటన్నగర్‌లో నివాసముంటున్న భీమయ్య పూరిగుడిసె ప్రమాదవశాత్తు కాలిపోయింది. విషయం తెలుసుకున్న ఇల్లెందు మార్కెట్ యార్డు కార్యదర్శి నరేశ్ ఆదివారం భీమయ్యకు నిత్యావసర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో రంజిత్, లక్ష్మయ్య, చందర్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

కులగణనలో మున్నూరు కాపులకు అన్యాయం

దుమ్ముగూడెం: మాట్లాడుతున్న నాయకులు, చర్ల: మాట్లాడుతున్న మున్నూరుకాపు నాయకులు, అశ్వారావుపేట టౌన్: రచ్చబండ కార్యక్రమంలో మున్నూరుకాపులు

అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 16: కుల గణనలో బీసీలలోని మున్నూరు కాపులకు తీవ్ర నష్టం జరిగిందని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు యూఎస్ ప్రకాష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక చిన్నంశెట్టి బజార్‌లో ఆదివారం 'రచ్చబండ' కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కుల గణనలో మున్నూరు కాపులకు జరిగిన అన్యాయాన్ని నివారించాలని, న్యాయం చేయాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం ఇస్తామన్నారు. సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కురిశెట్టి నాగబాబు, కట్టా శ్రీనివాసరావు, నాయకులు పాశం రామారావు, చిక్కం గోపాలకృష్ణ, బండారు శ్రీను, గుండెపెనేని ఉపేందర్ పాల్గొన్నారు.

చండ్రుగొండలో..

చండ్రుగొండ: రచ్చబండలో నినాదాలు చేస్తున్న మున్నూరుకాపులు

చండ్రుగొండ, ఫిబ్రవరి 16: మండలంలోని పోకలగూడెం గ్రామంలో ఆదివారం రచ్చబండ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం బాధ్యులు మాట్లాడుతూ.. కుల గణనలో మున్నూరు కాపులను ప్రభుత్వం తగ్గించి చూపిందని విమర్శించారు. కుల గణనను మళ్లీ చేపట్టాలని డిమాండ్ చేశారు.

దుమ్ముగూడెంలో..

దుమ్ముగూడెం, ఫిబ్రవరి 16: ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేలో బీసీల్లో అత్యధిక జనాభా కలిగిన మున్నూరు కాపులను తగ్గించేలా సర్వే నిర్వహించారని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు పూదోట సూరిబాబు ఆరోపించారు. ఆదివారం సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వద్దిరాజు రవిచంద్ర, రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్ పిలుపుమేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద రచ్చబండ నిర్వహించారు. తొలుత గాంధీజీ విగ్రహం వద్ద నిరసన తెలిపి వినతిపత్రం అందజేశారు. సూరిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో 55లక్షల పైచిలుకు మున్నూరు కాపులు జనాభా కలిగి ఉన్నారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం 28లక్షల జనాబా కలిగి ఉన్నారని లెక్కలు చెప్పగా రేవంత్ ప్రభుత్వం దానిని కుదించి 14లక్షలు ఉన్నట్లు తప్పులతడకగా కులగణన సర్వే నిర్వహించారని ఇది రాజకీయ కుట్రలో భాగమేనన్నారు. సమావేశంలో నాయకులు జగదీష్‌కుమార్, బాలకృష్ణ, ఏసురాజు, అల్లాడి వెంకటేశ్వరరావు, వేణుగోపాల్, హరిబాబు, సతీష్, అశోక్, అయ్యప్పరెడ్డి, ప్రసాద్, ఫణికుమార్, నవీన్, విశ్వ పాల్గొన్నారు.

చర్లలో..

చర్ల, ఫిబ్రవరి 16: మున్నూరు కాపులను కులగణ సర్వేలో తక్కువగా చూపించారని, తమకు న్యాయం చేయాలని మున్నూరుకాపు సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం చర్లలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. కులగణసర్వేలో రాష్ట్రంలో 22శాతం ఉన్న మున్నూరు కాపులను మూడున్నర శాతం తక్కువగా చూపించించారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కొండదేవయ్య పటేల్, మండల ఆధ్యక్షుడు విస్సా నాగభూషణం, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్

భద్రాచలం, ఫిబ్రవరి 6: భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10:30 గంటలకు గిరిజన దర్బార్ ఐటీడీఏ జరుగుతుందని ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని, గిరిజనులు సమస్యలను లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేయాలని తెలిపారు.

28 వరకు కుల గణన సర్వే

పాల్వంచ, ఫిబ్రవరి 16: కుల గణన సర్వేలో నమోదవని కుటుంబాలను ఈ నెల 16 నుంచి 28వ తేదీ వరకు సర్వే చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. మూడు విధాలుగా నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం మరోసారి అవకాశమిచ్చిందని పేర్కొన్నారు. టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

పదోతరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

పాల్వంచ, ఫిబ్రవరి 16: పట్టణంలోని బాలుర ఆశ్రమ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టును ప్రధానోపాధ్యాయుడు భద్రూనాయక్ నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ విజేతలు డి.దీక్షిత్‌కు, పార్థుకు బహుమతులను టీఎస్ టీటీఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా బాబూలాల్ నాయక్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకుడు రమేష్ రాథోడ్, టీఎస్ టీటీఎఫ్ జనరల్ సెక్రటరీ బాలకృష్ణ చౌహాన్, సేవాలాల్ సేన పాల్వంచ మండల అధ్యక్షుడు పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

20న చలో హైదరాబాద్

టేకులపల్లి, ఫిబ్రవరి 16: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని కోరుతూ ఈ నెల 20న హైదరాబాద్ జరిగే ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎట్టి నరసింహారావు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని కొప్పురాయి పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ, శ్రీను, మధు, రాజు తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరి ట్రస్టు సేవలు ఈ ప్రాంతానికి ఎంతో అవసరం

పంచాక్షారయ్య నవ నవతి కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు

మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, చిత్రంలో ఎమ్మెల్సీ తాతా మధు

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 16: తాళ్లూరి ట్రస్టు సేవలు ఈ ప్రాంతానికి ఎంతో అవసరమని ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. ఈ ట్రస్టు చైర్మన్‌గా తాళ్లూరి పంక్షారయ్య.. సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని గుర్తు చేశారు. ప్రతిఒక్కరూ తాళ్లూరి సేవలను కొనియాడాల్సిందేనన్నారు. పంచాక్షరయ్య 93వ జన్మదినం సందర్భంగా మండలంలోని ఇరవెండిలో ఆదివారం ఏర్పాటుచేసిన నవ నవతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఈ ప్రాంతమంటే తనకు ఎనలేని అభిమానమని అన్నారు. ఈ సందర్భంగా 101 మంది కవులతో కవి సమ్మేళనం నిర్వహించారు. ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, ఇతర ప్రముఖులు మండలి బుద్ధప్రసాద్, వందేమాతరం శ్రీనివాస్, గుమ్మడి గోపాలకృష్ణ, చిగురుమళ్ల శ్రీనివాస్, తాళ్లూరి బాబూరావు, తాళ్లూరి రాధాకృష్ణ, తాళ్లూరి రాజాశ్రీకృష్ణ, గాయత్రీ, తాళ్లూరి జయశేఖర్, నీలిమ, గొట్టిపాటి ప్రవీణ్‌కుమార్, అనితారాణి, వల్లూరిపల్లి వంశీకృష్ణ, బిక్కసాని శ్రీనివాసరావు, జలగం చంద్రశేఖర్, జలగం జగదీష్, తాళ్లూరి శ్రీహరిబాబు, తూము రామిరెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తాళ్లూరి సేవలను కొనియాడారు.

పోలీస్ వర్సెస్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్

148 పరుగుల లక్ష్యాన్ని చేధించిన ప్రెస్ జట్టు

క్రీడాకారులను అభినందించిన ఎస్పీ రోహిత్‌రాజు

విజేతగా నిలిచిన ప్రెస్ జట్టు ట్రోఫీ అందజేస్తున్న ఓఎస్డీ పంకజ్, ఏఎస్పీ విక్రాంత్ సింగ్

కొత్తగూడెం ప్రగతి మైదాన్, ఫిబ్రవరి 16 : ప్రజాసేవలో పోలీస్‌శాఖ, నిత్యం వార్తల సేకరణలో జర్నలిస్టులు నిమగ్నమవుతున్న నేపథ్యంలో మానసికోల్లాసం కోసం ఆదివారం కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి ప్రకాశం మైదానంలో పోలీస్ వర్సెస్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను పోలీస్ అధికారులు నిర్వహించారు. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పోలీస్ జట్టు 149 పరుగుల భారీ లక్ష్యాన్ని ప్రెస్ జట్టు ముందు ఉంచింది. తొలుత కొత్తగూడెం ఓఎస్డీ పరితోష్ పంకజ్ ఇరుజట్ల మధ్య టాస్‌ని వేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్పీ బిరుదరాజు రోహిత్‌రాజు సైతం మైదానంలోకి దిగి పోలీస్ జట్టు తరపున బ్యాటింగ్ చేశారు. కొత్తగూడెం ఓఎస్డీ పరితోష్ పంకజ్, భద్రాచలం ఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్ సైతం బ్యాటింగ్ చేసి పరుగుల లక్ష్యాన్ని ఇవ్వడంలో దోహదపడ్డారు. మొత్తం 148 పరుగులు పోలీస్ జట్టు సాధించింది. దీంతో సెకెండ్ ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ బరిలోకి దిగిన ప్రెస్ లెవెన్ జట్టు జర్నలిస్ట్ రేస్వంత్ పండుగ కెప్టెన్సీలో 149 పరుగుల లక్ష్యాన్ని చేధించింది. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్ని ఇస్తాయన్నారు. ముగింపు కార్యక్రమంలో కొత్తగూడెం ఓఎస్డీ పరితోష్ పంకజ్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఇరుజట్లకు విన్నర్, రన్నర్ కప్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ముప్పారపు కరుణాకర్, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ టి. రమేష్, సీనియర్ జర్నలిస్టులు జునుమాల రమేష్, పోతు రాజేందర్, మంద రాజేష్ కుమార్, ఎర్ర నాగేశ్వర్, నాయని రాజేష్, మేడి గుణ సురేష్, రాగళ్ల ప్రవీణ్‌కుమార్, సింగం అరుణ్‌కుమార్, రాము, శంకర్, క్రాంతి, కృష్ణం రాజు, వట్టికొండ రవి, కలీమ్, శేఖర్ పాల్గొన్నారు.

మండలంలో పలువురికి రేగా పరామర్శలు

అశ్వాపురం: లక్ష్మి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న రేగా కాంతారావు

అశ్వాపురం, ఫిబ్రవరి 16: మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదివారం మండలంలో పర్యటించి పలువురిని పరామర్శించారు. తొలుత కల్యాణపురం గ్రామంలో జరుగుతున్న మూడు లక్ష్మి సంస్మరణ సభలో హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబసభ్యులకు పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన చింతిర్యాలగూడెంకు చెందిన సవలం హర్షవర్ధన్ ఇంటికెళ్లి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మర్రి మల్లారెడ్డి, కంచుగట్ల వీరభద్రం, వెన్న అశోక్‌కుమార్, గోపిరెడ్డి, సుధీర్, ఎల్లయ్య, రాఘవులు, భద్రయ్య, రామ, సురేందర్‌రెడ్డి, పున్నారావు, శ్రీను, రాజు, నగేష్, రామ, పృథ్వీ పాల్గొన్నారు.

ఇల్లెందులో ఎమ్మెల్యే కోరం

ఇల్లెందు, ఫిబ్రవరి 16: పట్టణంలోని అనారోగ్యంతో బాధపడుతున్న వారిని, ఇటీవల మరణించిన వారి కుటుంబాలను ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదివారం పరామర్శించారు. ఆయన వెంట బొల్లం సూర్యం, చిల్ల శ్రీనివాస రావు, పింగళి నరేశ్, శంకర్, కణతాల వసంత్, పెండాల రాజు ఉన్నారు.

పేరయ్యను పరామర్శించిన మంత్రి తుమ్మల

ఇల్లెందు, ఫిబ్రవరి 16: ఇల్లెందు ఏరియా మాజీ సింగరేణి కార్మిక నేత కనగాల పేరయ్య ఇటీవల గుండె ఆపరేషన్ చేసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదివారం పరామర్శించారు.

కరాటే పోటీలకు రావాలని కలెక్టర్‌కు ఆహ్వానం

కలెక్టర్‌కు ఆహ్వానం పలుకుతున్న క్రీడా సంఘాల ప్రతినిధులు

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 16: ఈ నెల 23న కొత్తగూడంలో జరగబోయే కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలకు ముఖ్య అతిథిగా రావాలని కోరుతూ క్రీడాసంఘాల ప్రతినిధులు ఆదివారం కలెక్టర్‌ను ఆహ్వానించారు. జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డితోపాటు వివిధ క్రీడా సంఘాల అధ్యక్షులను కూడా ఆహ్వానించారు. టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ ఇంద్రాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మాలోత్ సింధును సన్మానించిన ఎమ్మెల్యే

సింధును సన్మానిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం అర్బన్, ఫిబ్రవరి 16: ఈ నెల 9న ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్ లో జరిగిన అథ్లెటిక్స్ 400 మీటర్ల రిలే విభాగంలో జిల్లాకు చెందిన మాలోత్ సింధు కాంస్య పతకం సాధించింది. ఈ సందర్భంగా ఆమెను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో సన్మానించారు. కోచ్ నరేష్‌ను సింధు తండ్రి మాలోత్ లక్ష్మణ్‌ను అభినందించారు.

కోలిండియా క్రీడాకారుడికి సన్మానం

సన్మానం అందుకుంటున్న గులాం గౌస్

కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 16: కోలిండియా స్థాయిలో ఐదు ఈవెంట్ల లో 20సార్లు ఆడిన కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ గార్డ్ గులాం గౌస్‌ను కార్పొరేట్ ఏరియాలోని ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ పొందుతున్న వివిధ ఏరియాలకు చెందిన సెక్యూరిటీ గార్డులు ఆదివారం సన్మానించారు. ఈ ఏడాది హాకీ విభాగంలో సెమీ ఫైనల్స్‌కు వెళ్లినందుకు అభినందనలు తెలిపారు. జూనియర్ ఇన్‌స్పెక్టర్లు నారాయణరెడ్డి, జి.శ్రీనివాస్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ న్యాయ విరుద్ధం'

చండ్రుగొండ, ఫిబ్రవరి 16: ఎస్సీ వర్గీకరణ న్యాయ విరుద్ధంగా ఉందని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ విమర్శించారు. ఆయన ఆదివారం చండ్రుగొండలో మండల అధ్యక్షుడు బడగు శంకర్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ ఆధిపత్యం కోసం ఎస్సీ వర్గీకరణ చేస్తున్నాయని ఆరోపించారు.

రాజేశ్‌కు ప్రతిభా పురస్కారం

కొత్తగూడెం అర్బన్, ఫిబ్రవరి 16: కొత్తగూడెం పట్టణానికి చెందిన కవి, చిత్ర కారుడు భూక్యా రాజేశ్‌ను ప్రతిభా పురస్కారం వరించింది. ఏపీ లో అనంతపురంలో జరిగిన సేవాఘడ్, సేవాలాల్ మహారాజ్ జయంత్యుత్సవాల్లో ఆయనను ఆ రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, అనంతపురం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తదితరులు సన్మానించి, పురస్కారం ప్రదానం చేశారు.

'తాటిపల్లి రెసిడెన్సీ'లో మంటలు

కొత్తగూడెం ప్రగతి మైదాన్, ఫిబ్రవరి 16: కొత్తగూడెంలోని తాటిపల్లి రెసిడెన్సీ 3వ అంతస్తులో ఆదివారం ఆకస్మికంగా మంటలు చెలరేగాయి. హోటల్‌లో ఉన్న వారంతా భయంతో బయటకు పరుగులు తీశారు. ఫైరింజన్‌తో సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ఏసీలో సాంకేతిక లోపాల కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని, సుమారు రూ.4.75లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని అంచనా వేస్తున్నట్లు జిల్లా ఫైర్ అధికారి మురహరి క్రాంతి కుమార్ తెలిపారు.

వంట సామగ్రి దగ్ధం

పాల్వంచ, ఫిబ్రవరి 16: స్థానిక ఇందిరానగర్ కాలనీ నివాసి గుర్రం అనీల్ ఇంట్లో ఆదివారం ప్రమాదశాత్తు మంటలు చెలరేగాయి. అనీల్ భార్య బేబీ వంట చేస్తుండగా అకస్మాత్తుగా మంటలు చెలరేగి, రూ.20వేల విలువైన వంట సామాగ్రి దగ్ధమైంది. ఫైర్ ఆఫీసర్ గుండా పుల్లయ్య ఆధ్వర్యంలో సిబ్బంది వచ్చి మంటలను ఆర్పేశారు.

కేసీఆర్‌కు దట్టీ కట్టాను..

2002 సంవత్సరంలో కొత్తగూడెం వచ్చినపుడు కేసీఆర్ చేతికి నేనే దట్టీ కట్టాను. ఇటీవల కొత్తగూడెం వచ్చినప్పుడు కూడా మరోసారి దట్టీ కట్టే అదృష్టం దక్కింది. ఆనాడు ప్రతి ఎన్నికలకు ప్రచారానికి తిరిగాము. ఉద్యమంలో కలిసి నడిచాం.

-హుస్సేన్, ఉద్యమకారుడు, కొత్తగూడెం

ప్రతి సభకు సైనికుడిలా పనిచేశా..

కొత్తగూడెం సభకు వచ్చినప్పుడు మాటీం అంతా కలిసి పనిచేశాం. వేంసూరులో కూడా అలానే ప